తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
23 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 49
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## సభలో విపక్షాలు సమయాన్ని వృథా చేస్తున్నాయ్



- సమస్యలను ప్రస్తావించకుండా అడ్డుకునే యత్నాలు
- బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగాలని ఆకాంక్ష : మోడీ

తరంగాలు-న్యూఢిల్లీ,

కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన తరువాత ఎన్డీయే సర్కార్ తొలి బడ్జెట్‌ను మంగళవారం ప్రవేశపెట్టబోతోంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. పార్లమెంటు విలువైన సమయాన్ని ప్రతిపక్షాలు వృథా చేస్తున్నాయని ఆయన విమర్శించారు.'నేను బరువెక్కిన హృదయంతో చెబుతున్నా... కొందరు ఎంపీలు, ఇతరులను తమ నియోజకవర్గ సమస్యలపై సభలో -మిగతా 2 లో



## స్మిత వ్యాఖ్యలపై దుమారం

- వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- దివ్యాంగులను అవమానించారని ఆగ్రహం

తరంగాలు-హైదరాబాద్,

సివిల్స్‌లో దివ్యాంగుల కోటా అవసరమా అంటూ సీనియర్ ఐఏఎస్ అధికారణి స్మితా సబర్వాల్ చేసి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేగుతోంది. స్మిత వ్యాఖ్యలను పలువురు తీవ్రంగా తప్పుబడుతున్నారు. తాజాగా... ప్రముఖ మోటివేటర్, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకురాలు బాలలత స్పందిస్తూ స్మితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగవైకల్యం ఉన్నవారి గురించి మాట్లాడటానికి స్మిత సబర్వాల్‌కు ఉన్న అర్హత ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జ్యుడిషియరీ, పార్లమెంటరీ వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలకు -మిగతా 2 లో



## మూసీనది ప్రక్షాళనకు సహకరించండి



- శుద్ధి పనులకు రూ.4వేల కోట్లు కేటాయించాలి
- పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌పురితో గ్యాస్‌పై చర్చ
- కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసి కోరిన సిఎం రేవంత్

తరంగాలు-న్యూఢిల్లీ,

తెలంగాణ ప్రభుత్వం రూ. 1.5లక్షల కోట్లతో చేపడుతున్న మూసీ రివర్ ప్రక్షాళనకు సహకరించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరంతా మూసీలో చేరుతోందని, దానిని శుద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. జాతీయ నదీ పరిరక్షణ ప్రణాళిక కింద మురికి నీటి శుద్ధి పనులకు రూ.4వేల కోట్లు కేటాయించాలని పాటిల్‌ను కోరారు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం -మిగతా 2 లో

## తెలంగాణలో మరో మూడ్రోజులు వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు హెచ్చరిక
- కలెక్టర్లు, ఎస్పీలతో సిఎస్ శాంతికుమారి సమీక్ష



తరంగాలు -హైదరాబాద్,

మరో మూడు రోజులు వర్షాలు ఉన్నందున్న అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. తెలంగాణలో వర్షాలు, వరదల ప్రభావంపై జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష నిర్వహించారు. ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా.. పునరావాస కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు తెగకుండా ముందు -మిగతా 2 లో

## రాహుల్‌తో సిఎం,మంత్రుల భేటీ

- రైతురుణమాఫీని వివరించిన సిఎం రేవంత్
- వరంగల్‌లో కృతజ్ఞత సభకు ఆహ్వానం



తరంగాలు-న్యూఢిల్లీ,

రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజాగా అమలు చేసిన రైతు రుణమాఫీ సహా పలు అంశాలపై చర్చించారు. రుణమాఫీ మూడు దఫాలుగా ఇవ్వనున్నామని, మెదటి విడతలో భాగంగా రూ. 6వేల కోట్లతో రూ.లక్ష -మిగతా 2 లో



## నేటినుంచి తెలంగాణ అసెంబ్లీ

దివంగత లాస్య నందితకు నివాళి

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభమవుతుంది. అనంతరం దివంగత ఎమ్మెల్యే లాస్య నందితకు అసెంబ్లీ సంతాపం తెలుపునున్నది. లాస్య నందితకు సంతాపం తెలిపే తీర్మానాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రవేశపెడుతారు. సంతాపం అనంతరం శాసనసభ నిరవధికంగా వాయిదా -మిగతా 2 లో

## నీట్ పేపర్ లీకేజీపై లోక్‌సభలో దుమారం



- పరీక్షల వ్యవహారం మొత్తం ఒక 'ఫ్రాడ్'గా మారింది
- పరీక్షా విధానంలో చాలా తీవ్రమైన సమస్య ఉంది
- అధికార పక్షాన్ని దులిపేసిన విపక్షనేత రాహుల్
- విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన మంత్రి ధర్మేంద్రప్రధాన్

తరంగాలు-న్యూఢిల్లీ,

పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం రోజే 'నీట్' పేపర్ లీక్ అంశంపై అధికార పక్షాన్ని విపక్షాలు నిలదీశాయి. పేపర్ లీక్ అనేది తీవ్రమైన సమస్య అని, దీనికి విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలని విపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పశ్నాపత్రాల లీకేజీ వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, దేశంలో పరీక్షల వ్యవహారం మొత్తం ఒక 'ఫ్రాడ్'గా మారిందన్నారు. డబ్బున్నోళ్లు విద్యావ్యవస్థను కొనేస్తున్నారని లక్షలాది మంది ప్రజలు నమ్ముతున్నారని, విపక్షాల అభిప్రాయం కూడా ఇదేనని స్పష్టం చేశారు. దీనికి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ, ప్రభుత్వానికి ఎలాంటి దాపరికారాలు లేవని అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో 'నీట్' పరీక్షా -మిగతా 2 లో



## ఎమ్మెల్సీ కవితకు డిఫాల్ట్ బెయిల్‌పై విచారణ

- ఆగస్టు 5కు వాయిదా వేసిన కోర్టు

తరంగాలు-న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు డిఫాల్ట్ బెయిల్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. సోమవారం కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణకు రాగా... ఆగస్టు 5కు కోర్టు వాయిదా వేసింది. నిర్దేశిత 60 రోజుల గడువులో పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయడంలో సీబీఐ విఫలం అయ్యిందని జూలై 8న కవిత తరపు న్యాయవాదులు -మిగతా 2 లో

# సభలో విపక్షాలు సమయాన్ని వృధా చేస్తున్నాయ్

(మొదటి తరువాయి)

మాట్లాడే సమయం ఇవ్వకుండా చేస్తున్నారు. రాజకీయ విభేదాలను పక్కనబెట్టి నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనాలి. సభలో నిరసనలు చేయడమే పనిగా పెట్టుకున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధంగా నిశ్శబ్దం చేసేందుకు ప్రయత్నించారని మోదీ అన్నారు. ఇదివరకు జరిగిన సభల్లో రెండున్నర గంటలు నాపై ప్రతిపక్షాలు నోటికొచ్చినట్లు మాట్లాడాయి. ప్రజాస్వామ్య సంప్రదాయాల్లో ఇలాంటి వ్యాఖ్యలకు తావుండదు. వీటన్నింటినీ దేశం నిశితంగా పరిశీలిస్తోంది. విపక్షాలు నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలి. కనీసం ఈ సమావేశాలైనా సజావుగా సాగుతాయని ఆశిస్తున్నా. 2014 తర్వాత కొంతమంది ఎంపీలు ఒకసారి, మరికొందరు రెండోసారి గెలిచారని అన్నారు. కానీ.. విపక్షాల అరుపుల మధ్య వారిలో చాలా మంది వారి సమస్యలను సభాసాక్షిగా వినిపించలేకపోయారు. ఇక నుంచైనా సమావేశాలను సజావుగా సాగనిస్తూ.. ప్రజల ఆకాంక్షలను సభలో వినిపించనివ్వండి. 60 సంవత్సరాల తరువాత వరుసగా మూడు సార్లు ఓ పార్టీ అధికారంలోకి రావడం ఇదే తొలిసారి. మూడోసారి అధికారం చేపట్టాక తొలి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం అని మోదీ వ్యాఖ్యానించారు. సుపరిపాలనకు ఈ బడ్జెట్ ముఖ్యమైనది. రాబోయే 5 ఏళ్లకు ఇది దిశానిర్దేశం చేస్తుంది. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి బలమైన పునాది అవుతుంది. గత మూడేళ్లలో దేశం 8 శాతం ఆర్థిక వృద్ధిని సాధించింది. దేశంలో పెట్టుబడిదారులకు సానుకూల వాతావరణం ఉంది. అందుకు తగినట్లు వేల సంఖ్యలో కంపెనీలు భారత్‌కి వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయ్. లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నాయ్' అని మోదీ పేర్కొన్నారు.

# స్మిత వ్యాఖ్యలపై దుమారం

(మొదటి తరువాయి)

వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసలు ఫీల్డ్‌లో పరిగెత్తుతూ స్మిత సబర్వాల్ ఎంతకాలం పనిచేశారని నిలదీశారు. వివక్షకు గురవుతున్న వికలాంగులను స్మిత సబర్వాల్ మాటలు మరింత కుంగదీశాయన్నారు. సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి మొదట అపాయింట్‌మెంట్ వికలాంగురాలికి ఇచ్చారని గుర్తు చేశారు. స్మిత తన మాటలు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారా? లేక ప్రభుత్వం తరపున మాట్లాడుతున్నారా అనేది తెల్చాలన్నారు. కోడ్ ఆఫ్ కండెక్ట్, సివిల్ సర్వేంట్ క్రమశిక్షణ రాహిత్యం కింద స్మిత సబర్వాల్‌పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగవైకల్యం ఉన్న జై పాల్ రెడ్డి ఉత్తమ పార్లమెంటరీ సాధించారని తెలిపారు. స్మిత సబర్వాల్‌పైన చర్యలు తీసుకోవాలి అని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. 'ఇప్పటికైనా సివిల్స్ పరీక్ష రాస్తాను.. నాకన్నా ఎక్కువ మార్కులు సాధించమని స్మిత సబర్వాల్' సవాల్ విసిరారు. స్టీఫెన్ హాకింగ్, సుదా చంద్రన్ వంటి మేధావులు అంగవైకల్యం జయించారన్నారు. కేసీఆర్ హయాంలో పదేళ్ల పాటు సీఎంవోలో పనిచేసి కనీసం అడ్మినిస్ట్రేషన్‌పైన అవగాహన లేకుండా మాట్లాడటం బాధాకారమన్నారు. అంగవైకల్యంతో పద్మశ్రీ, పద్మ భూషన్ అవార్డులు తీసుకున్నవారు ఉన్నారన్నారు. 24 గంటల్లో స్మిత సభర్వాల్ తన మాటలు వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. రేపటిలోగా ప్రభుత్వం ఈ అంశంపైన స్పందించకపోతే టాంక్ బండ్‌పైన నిరసన తెలియజేస్తామని బాలలత స్పష్టం చేశారు. 'ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసు ఉద్యోగాలకు ఎక్కువగా క్షేత్ర స్థాయిలో పని చేయాల్సి ఉంటుంది.. ప్రజల కష్టాలను నేరుగా వినాల్సి ఉంటుంది.. ఇందుకు శారీరక దృఢత్వం, అవసరం.. కొన్నిసార్లు కఠిన సమయాల్లో పని చేయాల్సి ఉంటుంది.. వైకల్యం ఉన్న వారిని గౌరవిస్తున్నాను... కానీ వైకల్యం ఉన్న ÷లైట్‌ను విమానయాన సంస్థలు నియమించుకుంటాయా? వైకల్యం ఉన్న సర్జన్ సేవలను మీరు విశ్వసిస్తారా?' అంటూ ఐఏఎస్ అధికారిని స్మితసబర్వాల్ ట్వీట్ చేశారు. అయితే దివ్యాంగులపై స్మిత వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# నేటినుంచి తెలంగాణ అసెంబ్లీ

(మొదటి తరువాయి)

పడనున్నది. సభ వాయిదా అనంతరం సభా వ్యవహారాల కమిటీ భేటీ కానున్నది. ఈ సందర్భంగా బడ్జెట్ సమావేశాల పనిదినాలు, అజెండాను బిజినెస్ అడ్వైజరీ కమిటీ ఖరారు చేయనున్నది. శాసనమండలి బుధవారం నుంచి ప్రారంభం అవుతుంది. తాజా సమాచారం ప్రకారం సమావేశాలు ఆగస్ట్ 2 వరకు జరిగే అవకాశం ఉంది. రైతురుణమాఫీ, రైతుభరోసా, ఇతర పలు అంశాలపై సభలో చర్చించే అవకాశం ఉంది. ఆర్థికస్థితి సమా మేడిగడ్డ, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. సమావేశాలకు సంబంధించి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్సీ కవితకు డిఫాల్ట్

## బెయిల్‌పై విచారణ

(మొదటి తరువాయి)

పిటిషన్ వేసి వాదనలు వినిపించారు. సీబీఐ కవితను 2024 ఏప్రిల్ 11న అక్రమంగా అరెస్టు చేసిందని కోర్టుకు తెలిపారు. జూన్ 7న సీబీఐ అసంపూర్తి ఛార్జ్ షీట్ దాఖలు చేసిందని కవిత తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. సీబీఐ చార్జ్‌షీటులో తప్పులు ఉన్నాయని కోర్టు కూడా పేర్కొంది. సీఆర్పీసీ167(2) ప్రకారం కవిత డిఫాల్ట్ బెయిల్ పొందే హక్కు ఉందని... ఏడు ఏళ్ళ శిక్ష పడే కేసులో 60 రోజుల వరకు మాత్రమే కస్టడీకి అవకాశం ఉందని... తాము డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన జూలై 6 తేదీ నాటికి కవిత 86 రోజుల కస్టడీ పూర్తి అయ్యిందని ఢిల్లీ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు గతంలో వాదనలు వినిపించారు. ఈరోజు మరోసారి పిటిషన్‌పై విచారణకు రాగా.. కోర్టు ఆగస్టు 5కు వాయిదా వేసింది. కాగా.. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన కవిత దాదాపు నాలుగు నెలలుగా తీహార్ జైలులోనే ఉన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కేసులు నమోదు చేసిన సీబీఐ, ఈడీ... కవితను అదుపులోకి తీసుకున్నాయి. అయితే కవిత అరెస్ట్ నాటి నుంచి బెయిల్ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. అనేక మార్లు బెయిల్ మంజూరు చేయాలంటూ ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు పిటిషన్ వేయడం... అందుకు కోర్టు ధిక్కరచడం షరా మామూలుగా మారింది. దీంతో గత కొద్ది నెలలుగా కవిత జైలు జీవితాన్ని గడుపుతూ వస్తున్నారు.

# మూసీ నది ప్రక్షాళనకు సహకరించండి

ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది డెవలప్మెంట్, రాష్ట్రంలోని ఇళ్లకు నల్లా కనెక్షన్ల కోసం పెద్దఎత్తున నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే గోదావరి నదీ జలాలతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లను నింపే పనుల కోసం మరో రూ.6వేల కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్లను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్‌కు నీటి కష్టాలు ఉండవని కేంద్ర మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు. 2019లో జల్ జీవన్ మిషన్ ప్రారంభమైనా తెలంగాణకు ఇంతవరకూ నిధులు ఇవ్వలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 7.85లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్ లేదని పాటిల్ దృష్టికి తీసుకెళ్లారు. నల్లా లేని ఇళ్లతోపాటు



పీఎంఏవై అర్బన్, రూరల్ కింద చేపట్టే ఇళ్లకు సైతం నల్లా కనెక్షన్ ఇచ్చేందుకు రూ.16,100 కోట్లు వ్యయం అవుతుందని తెలిపారు. ఈ ఏడాది నుంచి తెలంగాణకు జల్ జీవన్ మిషన్ నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అంతకు ముందు పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. తెలంగాణలో రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రికి తెలియజేసారు. వినియోగదారులకు ఇచ్చే రాయితీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీ) చెల్లించే అవకాశాన్ని కల్పించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అధికారులు.

# నీట్ పేపర్ లీకేజీపై లోక్‌సభలో దుమారం

(మొదటి తరువాయి)

పత్రం లీకేజీ అంశాన్ని రాహుల్ లేవనెత్తుతూ, పేపర్ లీక్‌పై మంత్రి తనను తప్ప అందరినీ నిందించారని అన్నారు. 'నీట్' విషయంలోనే కాకుండా మన పరీక్షా విధానంలో చాలా తీవ్రమైన సమస్య ఉందని యావద్దేశానికి స్పష్టంగా అర్థమైందని, అయితే మంత్రి మాత్రం తనను తాను మినహాయించుకుని అందరినీ నిందించారని అన్నారు. అసలిక్కడ ఏమి జరుగుతోందో దాని మౌలిక సూత్రాలను కూడా ఆయన అర్థం చేసుకున్నట్టు తనకు అనిపించడం లేదన్నారు. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ కేంద్రంపై విమర్శలు గుప్పిస్తూ, ప్రశ్నాపత్రాల లీకేజీలో ప్రభుత్వం రికార్డు సృష్టించిందని అన్నారు. కొన్ని సెంటర్లలో 2000 మందికి పైగా పాసయ్యారని, విద్యాశాఖ మంత్రి ఇక్కడ ఉన్నంతవరకూ విద్యార్థులకు న్యాయం జరగదని అన్నారు. నీట్ ప్రశ్నాపత్నం లీకేజీ వ్యవహారంపై విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నకు ధర్మేంద్ర ప్రధాన్ సమాధానమిస్తూ, ప్రభుత్వం ఏదీ దాచిపెట్టడం లేదని, నిజానిజాలను సుప్రీంకోర్టుకు తెలియజేసిందని, ప్రస్తుతం ఈ కేసు సుప్రీంకోర్టు విచారణలో ఉందని చెప్పారు. కోర్టు ఇచ్చే ఆదేశాల గురించి మనం ఎదురుచూద్దామని చెప్పారు. ఈ ఏడాది మే 5న నీట్-యూజీ పరీక్ష జరిగినప్పుడు పాట్నాలో పేపర్ లీక్ చోటుచేసుకోవడం మినహా గత ఏడేళ్లలో ఎలాంటి పేపర్ లీకేజీలు లేవన్నారు. ప్రస్తుతం నీట్ పేపర్ లేకేజీ వ్యవహారంపై సీజేఐ నేతృత్వంలో విచారణ జరుగుతున్నందున వాస్తవాలన్నీ బయటకు వస్తాయని చెప్పారు. ఎన్‌టీఏ ఏర్పాటు చేసినప్పటి నుంచి 240కి పైగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 5 కోట్ల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 4.5 కోట్ల మంది పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. కేంద్రంలో ఎన్డీయే సర్కారు మూడోసారి కొలువుదీరిన తర్వాత సోమవారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా దేశవ్యాప్తంగా దుమారం సృష్టిస్తోన్న నీట్ పేపర్ లీక్ అంశం చర్చకు వచ్చింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీట్ అంశంపై మాట్లాడుతుంటే.. విపక్షాలు నిరసన వ్యక్తంచేశాయి. ప్రతిపక్ష ఎంపీల నినాదాలతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. మరోవైపు.. ఈ అంశంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు చేశారు. భారత పరీక్షా వ్యవస్థ ఒక మోసమంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ పేపర్ లీక్‌లపై విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తనను తప్ప అందరినీ నిందిస్తున్నారన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. 'గత ఏడేళ్ల కాలంలో పేపర్ లీక్ జరిగిన దాఖలాలు లేవు. ఎన్టీఏ ఇప్పటివరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. ప్రస్తుతం నీట్ లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది' అని వెల్లడించారు. ఈ ప్రభుత్వం పేపర్‌లీక్‌ల విషయంలో రికార్డు సృష్టిస్తుందని ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంతకాలం విద్యార్థులకు న్యాయం దక్కదన్నారు. ఇదిలాఉంటే.. కావడి (కన్వర్) యాత్ర మార్గంలో హోటళ్లపై యజమానుల పేర్లు రాయాలంటూ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనను విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. దీనిపై చర్చ జరపాలంటూ రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ తిరస్కరించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి శతృఘ్న సిన్హా ఎంపీగా విజయం సాధించారు. ఆయన జూన్‌లో జరిగిన పార్లమెంట్ సమావేశాల సమయంలో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఇప్పుడు సభ ప్రారంభం కాగానే ఆయన ప్రమాణం చేశారు.

# తెలంగాణలో మరో మూడ్రోజులు వర్షాలు

(మొదటి తరువాయి)

జాగ్రత్తలు చేపట్టాలని చెప్పారు. జిల్లాల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని, భద్రాద్రి.. ములుగు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించాలని అధికారులకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. రాగల మూడు రోజులపాటు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆయా జిల్లాల్లో వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం సోమవారం బలహీనపడి తూర్పు మధ్యప్రదేశ్, పరిసర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృత మైంది. దీని అనుబంధ ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6కి.మీ ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఆగ్నేయం వైపు వంగి ఉంది. రుతుపవన ద్రోణి ఇవాళ జైసల్మేర్, అజ్మీర్, గుణ, తూర్పు మధ్యప్రదేశ్ పరిసర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమై అల్పపీడనం మీదుగా వెళ్తూ.. తూర్పు- మధ్య బంగాళాఖాతం వరకు సగటున సముద్రమట్టానికి 1.5 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. మరోవైపు తెలంగాణలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. పగటివేళ ముసురు వాన కురుస్తుండగా.. రాత్రిళ్లు వాన దంచికొడుతోంది. హైదరాబాద్ నగరంతోపాటు జిల్లాలు తడిసిముద్దయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు జిల్లాల్లో అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. సోమవారం భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అప్రమత్తమైన అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు.

# రాహుల్‌తో సీఎం, మంత్రుల భేటీ

(మొదటి తరువాయి)

లోపు రుణాలు మాఫీ చేసినట్లు రాహుల్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ నెలాఖరున నిర్వహించే వరంగల్ కృతజ్ఞతా సభకు రావాలంటూ రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను మర్యాదపూర్వకంగా కలిసినట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల అమలు తీరును వారికి వివరించినట్లు భట్టి చెప్పుకొచ్చారు. మహిళలకు



ఉచిత బస్సు ప్రయాణం, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ హామీల అమలుతీరు విధానాన్ని అగ్రనేతలకు వివరించామని తెలిపారు. తంలో గ్యాస్ కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే ఖాతాదారుల అకౌంట్లలో సబ్సిడీ పడేదన్నారు. ప్రస్తుతం దీని కోసం ప్రభుత్వ ఖాతాలో ముందుగానే రూ.10 కోట్లు డిపాజిట్ చేసినట్లు వివరించినట్లు చెప్పారు. రూ.500రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని, భవిష్యత్తులో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయబోతున్నట్లు చెప్పామన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి తెలంగాణ పీసీసీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. రాహుల్ గాంధీని త్వరలో రాష్ట్రానికి రావాలని ఆహ్వానించినట్లు డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి





**-రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి**

**తరంగాలు ప్రతినిధి/జనగామ :**
రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను వేగవంతం చేయాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నంగునూరు మండలం నర్మెటలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను ఆయిల్ ఫెడ్ అధికారులతో కలిసి జంగా రాఘవ రెడ్డి పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీ, అన్ని వసతులతో కూడిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నర్మెటలో నిర్మించడం జరుగుతుందన్నారు.ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో నూనె ఉత్పత్తి చేయడమే కాదు..రిఫైనరీని పెట్టి ఫైనల్ ప్రొడక్ట్‌ను ఇక్కడ నుంచే నేరుగా మార్కెట్‌లోకి పంపడం జరుగుతుందన్నారు. గత మూడు సంవత్సరాల కిందట ఆయిల్ పామ్ పంటను పెట్టిన రైతుల నుంచి గత నెల నుంచి పంట దిగుబడి వస్తుందన్నారు.రానున్న 4 నెలల్లో పంట ఉత్పత్తి ప్రారంభమౌతోంది కాబట్టి పంటను కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రైతులు పండించిన ఆయిల్ పామ్‌కు సంబంధించిన రవాణా ఖర్చును వ్యవసాయ భూమి నుంచి నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వరకు పామయిల్ ఫ్యాక్టరీనే చెల్లిస్తుందన్నారు. దేశానికి ఏడాదికి కోటి టన్నుల ఫామాయిల్ అవసరముందని కానీ 3 లక్షల టన్నులే అందుబాటులో వుందన్నారు. మిగతాది మలేషియా, ఇండోనేషియా వంటి ఇరత దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు జంగా రాఘవరెడ్డి పెర్కొన్నారు. ప్రభుత్వంపై కూడా ఆయిల్ పామ్‌కు మెట్రిక్ టన్నుకు కనీసం రూ. 18వేలు ఇవ్వాలని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ద్వారా రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి కేంద్రం పై ఒత్తిడి పెంచేలా ఈ అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకునేలా క్రుషి చేస్తామన్నారు. ఆపైన కూడా మద్దతు ధర ఇస్తే ఇంకా కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఇంపోర్ట్ డ్యూటీని తగ్గించడంతో విదేశాల నుంచి మన దేశానికి పెద్ద మొత్తంలో దిగుమతి అవుతుంద న్నారు. దీంతో విదేశీ మరకద్రవ్యాన్ని కోల్పోతు న్నామన్నారు. ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకునే ఆ యిల్‌పై సెస్ విధిస్తే మన రైతుల ఆయిల్ పామ్‌కు ధరపెరిగి లాభం చేకూరు తుంద న్నాయి. పామాయిల్ రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కార్పోరేషన్ ఎప్పటికపుడు అందుబాటులో వుండి రైతుల సమస్యలు, అనుమానాలను తొలగిస్తామన్నారు. అందుకు అధికారులు ఫీల్డ్ లో నిరంతరం వుండి రైతులతో మెరుగైన సంబంధాలు ఎర్పర్చుకోవాలని అధికారులకు సూచించారు.ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులు రైతులకు కావాల్సిన సూచనలు సలహాలు ఇవ్వాలని తనతో వున్న అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్‌లో అంతర్ పంటగా నాటు కోళ్లు, ఇతర పంటలను వేసుకొని అధిక ఆదాయం పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పొరెబోయిన గోపయ్య ఆశయాలనుసాధించాలి

**-సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
పొరెబోయిన గోపయ్య ఆశయాలను సాధించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో గోపయ్య చిత్రపటానికి పూలమానులేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో గోపయ్య కీలకపాత్ర పోషించారన్నారు. మిర్యాలగూడ డివిజన్లో జిల్లాలో సిపిఎం పార్టీ బలోపేతం కు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. కడు పేదరికంలో ఉన్నప్పటికీ పేద ప్రజల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం అనేక రాజీలేని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పోలీసుల నిర్బంధాలను ఎదుర్కొని ఉద్యమాలు చేశారని చెప్పారు ఆయన చూపిన మార్గాన్ని కార్యకర్తలు ఆచరించి ఆశయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు భవాండ్ల పాండు, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు రేమిడల పరశు రాములు పోలేబోయిన వరలక్ష్మి, గాదె పద్మ, పగిడోజు రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, దేవయ్య, కె. రమేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## మోర్పిరాలలో ఎయిమ్స్ వైద్య క్యాంపు





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోర్పిరాల గ్రామంలో సోమవారం రోజు ఎయిమ్స్ ఆధ్వర్యంలో వైద్య క్యాంపు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. ఎయిమ్స్ వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మేరకు మందులను క్యాంపుకు హాజరైన జనాలకు అందచేసారు. ఈ క్యాంపులో ఎయిమ్స్ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు,మోర్పిరాల, మోదుగుకుంట, చిన్నగూడెం, సింగారం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మకూరు (ఎం) మెయిన్ రోడ్డు నుండి సబ్ మార్కెట్ వరకు డబల్ రోడ్డు నిర్మించాలి

**-సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం**




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని మోత్కూర్ -భువనగిరి ప్రధాన రహదారి నుండి సబ్ మార్కెట్ వరకు గుంతలతో కూడిన చిన్న రోడ్డు ఉండడంతో పలు సమస్యలపై మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రధాన మెయిన్ రోడ్డు నుంచి సబ్ మార్కెట్ వరకు డబుల్ రోడ్డును ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని అంగడి (సంత)లో మండల కేంద్రంలో డబల్ రోడ్డు నిర్మించాలని సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై బీటీ రోడ్డు దెబ్బతిని కంకర తేలి, అన్ని గుంతలు ఏర్పడి గుంతలలో నీళ్లు నిలిచిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరిగే అంగడి (సంత) లో కూడా అన్ని గుంతలు ఏర్పడ్డాయని, అంగడిలో సులబ్ కాంప్లెక్స్ (మరుగుదొడ్లు) లేక దూరప్రాంతాల నుంచి వచ్చే మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరుగుదొడ్లు నిర్మించాలని, మంచినీటి వసతి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో డబల్ రోడ్డును ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలోఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని, ఈప్రభుత్వమైన వెంటనే స్పందించి మండల కేంద్రంలో డబల్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని సిపిఎం పార్టీమండల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, గుణబోయిన స్వామి, నార్కట్పల్లి ఆగయ్య, బట్టు వీరయ్య, మధుసూదన్, ఎం. పుల్లయ్య, టి. అంజయ్య, ఆర్. సాయి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి





**-భువనగిరిలో 5000మంది పైగా విద్యార్థులతో మహా ర్యాలీ రాస్తారోకో.**
**-2024 బడ్జెట్లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి.**
**-పల్లగొర్ల మోదీరాందేవ్**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
భువనగిరివిద్యార్థులకు పెండింగ్లో ఉన్న 7000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులు భువనగిరి బాయ్స్ గవర్నమెంట్ కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు,పోలీసులు ఆపడంతో ధర్నా చేశారు. ఎడ్ల మహాలింగం,మణికంఠ గౌడ్,వట్టెం మధు,నితీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన 7000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి మారలేదు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో కొఠారి కమిషన్ ఆధారంగా విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది మెగా డీఎస్సీ 25 వేల ఉద్యోగాలు ఇవ్వాలి గ్రూప్1,2,3,పోస్టుల టీఎస్ నుండి టి జి కి పేర్లు మార్పుకు2,700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం,ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, మణికంఠ గౌడ్,వట్టెం మధు,నితీష్ కుమార్,నుచు మహేష్,నవీన్,సిద్దు, ఆకాష్,సతీష్,రమేష్, శ్రీకాంత్ మనోజ్, ఓం ప్రకాష్,బింగి దీపక్, రమాదేవి,మానస, సుప్రియ,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి







-ప్రజలకు మెరుగైన సత్వర వైద్య సేవలు అందించాలి
జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

తరంగాలు/తొర్రూర్

సోమవారం ప్రజావాణి కార్యక్రమం తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆర్డీఓ నరసింహారావు, సంబంధిత అధికారులతో కలిసి (గ్రీవెన్స్) నిర్వహించారు ,తొర్రూరు డివిజన్ పరిధిలోని వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరిస్తూ సంబధిత శాఖల అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.తొర్రూరు మండలం, అమ్మపురం గ్రామానికి చెందిన చింతకుంట్ల విజయ, తమ వ్యవసాయ భూమి సర్వే నెంబర్లు తప్పుగా పడ్డాయని వాటిని సరి చేయాల్సిందిగా దరఖాస్తు చేశారు,తొర్రూరు గ్రామం, మండలం కు చెందిన సర్వే బిక్షపతి, తమ యొక్క భూమి రికార్డులలో తక్కువగా నమోదు అయినందున సర్వే చేసి సరి చేయగలరని దరఖాస్తు చేశారు, వంతడుపుల గ్రామం, నరసింహుల పేట మండలం, కు చెందిన ఐనాల వెంకటనర్సు, తమభూమి ఎస్సారెస్పీ కాల్వ క్రింద పోయిందని ఇప్పటివరకు నష్టపరిహారం డబ్బులు రాలేదని ఇప్పించుటకు దరఖాస్తు చేసియున్నారు, తొర్రూరు పట్టణ ప్రజల సౌకర్యార్థం డంపింగ్ యార్డ్ కోసం ఐదు ఎకరాల స్థలం కేటాయించుటకు కోరియూన్నారు, తొర్రూరు డివిజన్ పరిధిలో పూర్తయిన రెండు పడకల గదుల ను కేటాయించి, అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికముగా భూ సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులు వచ్చాయని, మొత్తం కలిపి (50) దరఖాస్తులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చాయని, అట్టి దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.అనంతరం శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు, తొర్రూర్ పురపాలక సంఘం పరిధిలో అంతర్గత పనులు, సానిటేషన్, బిల్డింగ్ పర్మిషన్, పన్నుల వసూలు, పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలనీ ప్రతివారం మున్సిపల్ పరిధిలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు,డివిజన్ పరిధిలో వ్యవసాయ శాఖ అప్రమత్తంగా ఉంటూ నిత్యం ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలని, రైతు రుణమాఫీ పథకం అమలులో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.అనంతరం తొర్రూరు ఏరియా హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, హాస్పిటల్ పరిధిలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల గురించి ఆరా తీశారు, ఓపి పేషెంట్లకు అందిస్తున్న సేవల గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు, హాస్పిటల్ లోని ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్స్ వార్డ్స్, ఫార్మసీ, లను స్వయంగా పరిశీలించారు. ఏరియా హాస్పిటల్ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని, విధులలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలిపారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రం తనిఖీ చేసి లబ్ధిదారులకు అందిస్తున్న సేవలు గురించి అక్కడికి వచ్చిన లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం సూచించిన పథకాల వివరాల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి నరసింహారావు, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎడిఏ శోభన్ బాబు, అన్ని విభాగాల డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని భూమిలేని దళితులకు పంచాలి

-జూలకంటి రంగారెడ్డి



తరంగాలు/ మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామం 719 సర్వే నెంబర్ లో ఉన్నటువంటి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని తక్షణమే నిరుపేదలైన భూమిలేని దళితులకు పంచాలని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రోజు అట్టి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల పొలం ఇస్తానని మొండి చేయి చూపిందని ఈ ప్రభుత్వమైన భూమి లేని దళితులకు ఎటువంటి ఇబ్బందులు సృష్టించకుండా తడకమళ్ల గ్రామం 719 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూములను పంచాలని వారు కోరారు. లేకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూములను పేదలకు పంచుతామని వారు తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, శాఖ కార్యదర్శి జిల్లా నగేష్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, సుధాకర్,మచ్చ వెంకన్న, జిల్లా సైదులు, మచ్చ మైసయ్య, బొజ్జ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గర్వించదగ్గ మహాకవి దాశరథి

-మోడల్ స్కూల్ లో బాల కవి సమ్మేళనం



తరంగాలు ప్రతినిధి/జఫర్గడ్:

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో దాశరధి కృష్ణమాచార్యుల జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు విభాగ అధ్యక్షులు,ఉపాధ్యాయులు డాక్టర్ మహేందర్ ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయులు భూక్య నరేష్, నాగలక్ష్మి సహకారంతో బాల కవి సమ్మేళనం నిర్వహించారు.మహాకవి దాశరధి కృష్ణమాచార్యులను స్మరిస్తూ పాటలు, కవితలు, పద్యాలు, పాడి వినిపించారు. ఈ పోటీల్లో పాల్గొని విజేతలైన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ డి శ్రీకాంత్ బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దాశరధి కృష్ణమాచార్యులు తెలంగాణ గర్వించదగ్గ మహాకవి అని ఆయన జయంతి సందర్భంగా పాఠశాలలోబాల కవి సమ్మేళనం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జానీ నాయక్, కిరణ్ కుమార్ ,గణేష్ కందగట్ల,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధించేంతవరకు పోరాడుతాం

-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బొట్ల శంకర్ మాదిగ



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా

ఎస్సీ వర్గీకరణ సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం. అది సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని ఎంఆర్ పీ ఎస్ రాష్ట్ర అధికారి ప్రతినిధి బొట్ల శంకర్ మాదిగ అన్నారు. దేశంలో మాదిగ మాదిగ ఉప కులాల న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరణ అన్నారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. 10 సంవత్సరాల క్రితం కేంద్రం లో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి చెయ్యకపోవడం , మరల అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఏబిసిడి వర్గీకరణ చేసి చట్టబద్ధత కల్పిస్తామని మాట ఇచ్చి మోసం చేసిందన్నారు. వర్గీకరణ లేకపోవడం వలన మాదిగలు విద్య,ఉద్యోగ, రాజకీయ అవకాశాలకు దూరంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గికరణ సాధనకై వచ్చేనెల 9న హాలో మాదిగ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## విద్యా వ్యాపారాన్ని అరికట్టండి

-బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన కొన్ని ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల దగ్గర నుండి పెద్ద మొత్తంలో ఫీజులు వసూళ్లు చేస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరు కట్టినట్టుగా వ్యవహరించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు కొన్ని పాఠశాలలలో ఎల్ కే జి విద్యార్థికే 50,000 వరకు వసూళ్లు చేస్తూ విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ కూడా సంబంధిత అధికారులు యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో వారి దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో.. రాయించు నరసింహ, నరేష్, గంగాధర్, అజయ్, హరి, ఉపేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

-ఎమ్మెల్యేకు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి



తరంగాలు/ మిర్యాలగూడ ప్రతినిధి

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం, గుడ్డు బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 10వేలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వంట చేసేందుకు అవసరమైన గ్యాస్ కు సబ్సిడీ ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని అక్షయపాత్ర లాంటి సంస్థలకు అప్పగించరాదని చెప్పారు. కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ నాయకులు కరీమున్నీసా, మంగ, సైదమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## హైవే రోడ్డుపై గుంతలను పూడ్చిన పోలీస్ సిబ్బంది

తరంగాలు న్యూస్ తొర్రూర్...

అడగుకో గుంతతో ప్రమాదకరంగా ఉన్న తొర్రూరు మండలలో వరంగల్ ఖమ్మ ప్రధాన రహదారిపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో సిమెంట్ తో గుంతలు పూడ్చివేశారు. ఆర్అండ్ బీ శాఖ గతంలో వర్షాకాలం ముందు రోడ్డు సేఫ్టీ పనుల కింద చేపట్టాల్సిన గుంతల పూడ్చివేతను నిధుల కొరతతో చేపట్టడం లేదు. ఈ రోడ్డుపై ప్రయాణించేదెలా అని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తుండటంతో తొర్రూరు మండల పరిధిలోని వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి



ఎంహెచ్ 563 రోడ్డులో సుమారుగా 10 కిలోమీటర్లు గుంతలను పూడ్చేందుకు తొర్రూరు సిఐ సంజీవ ఎస్ఐ జగదీష్ ఇద్దరు సిద్ధపడి సిమెంట్ మరియు ఇసుక తెప్పించి గుంతలను పూడ్చారు.దీంతో వాహనదారులు



గతంలో గుంతలతో పడిన ఇబ్బందులకు కొంతవరకు తీరాయని సంతోష వ్యక్తం చేశారు. ఒకటి, రెండు వర్షాలు కురిస్తే గట్టిపడి కొంతకాలం వరకు గుంతల బాధ తప్పుతుందని పలువురు అంటున్నారు

# బాలికల గురుకుల పాఠశాల/కళాశాల ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే








**– బిఎల్ఆర్**

తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
మిర్యాలగూడ దామరచర్ల మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల/ కళాశాల(బాలికల) లో అకస్మికంగా సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బి ఎల్ ఆర్ మరియు ఎంఈఓ బాలాజీ నాయక్, హాస్టల్ లోని డైనిన్ హాల్ సందర్శించి మధ్యాహ్న బోజనాల నాణ్యతను పరిశీలించారు .. రోజు వారి బోజన పట్టికలోని పదార్థాలు అన్ని సక్రమంగా వస్తున్నాయా లేదా అని విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకోవడం జరిగింది.. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు అనంతరం పాఠశాల/కళాశాల లోని క్లాస్ రూమ్ లో సందర్శించి విద్యార్థులతో మాట్లాడి క్లాస్ రూమ్ లలో ఉన్న సదుపాయాలు విద్యార్థుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు ... అలాగే విద్యార్థులు ప్రతిఒక్కరూ నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి వారి విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలి అని కోరారు.. ఈ సందర్భంగా మొక్కల యొక్క ప్రాధాన్యత, మిర్యాలగూడ నియోజకవర్గ పర్యావరణం, కాలుష్యం పై విద్యార్థులకు వివరించారు .. అలాగే విద్యార్థులకు ఎలాంటి అవసరాలు ఉన్నా నాకు సంప్రదించండి నేను ఏర్పాటు చేస్తాను కానీ మీరు మాత్రం మంచిగా చదువుకొని నేను నా మిర్యాలగూడ అని గర్వంగా చెప్పుకునే విధంగా ఎదగాలి అని అన్నారు.అనంతరం పాఠశాల/ కళాశాల హాస్టల్ యాజమాన్యంతో మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి , మెనూ లో ఉన్న ప్రతీ ఒక్కటి వారికి అందించాలి పోషకాహారం అందించినప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు మంచిగా చదువుకుంటారు .. నేను మరోసారి సంధర్శిస్తాని మరలా ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు...

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతకు లేదు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
ప్రభుత్వ విప్,బడుగు బలహీనవర్గాల నేత, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని విమర్శించే నైతిక హక్కు గొంగిడి సునీతకు లేదు.సోమవారం పత్రిక విలేకరులతో రాజపేట మండల కేంద్రంలోని కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో కాంగ్రెసు మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ మహేందర్ గౌడ్, యూత్ కాంగ్రెసు మండల అధ్యక్షుడు ఇంజ నరేష్ మాట్లాడుతూ ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక సునిత విమర్శిస్తుంది.రెండుసార్లు ఆలేరు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే, నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చూపించు. మహిళా గవర్నర్ను దుర్భాషలాడినప్పుడు విప్ గా, సాటి మహిళగా నోరు మెదపని నువ్వా నైతికత గురించి మాట్లాడేది. తెలంగాణ రాజకీయాల్లో కెసిఆర్ వాడిన జుగుప్సాకరమైన భాష ఏ నాయకుడు వాడలేదు.రైతులకు బేడీలు వేసినప్పుడు, నిరుద్యోగులను నిర్బంధించినప్పుడు ఇలా స్పందించి ఉంటే బాగుండేది.మాజీ ఎమ్మెల్యే సునీత ప్రెస్ మీట్ చూస్తే ఆలేరులో రాజకీయ ఉనికి కోల్పోయి, ప్రజలు దూరం కొడుతున్నారనే బాధతో మాట్లాడినట్టు కనిపిస్తుంది.ఇవాళ కేసీఆర్ కేటీఆర్ మెప్పు కోసం పదవుల కోసం మాట్లాడుతున్నారు తప్ప మరొకటి కాదు. తెలంగాణ ప్రజలు ఓటు ద్వారా మీకు తగిన బుద్ధి చెప్పిన గాని సిగ్గు రావడం లేదు జ్ఞానోదయం కలగడం లేదు.టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు.మా ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో తేల్చుకుందామా చర్చకు సిద్ధమా? తెలంగాణ దొరల పాలన నుండి విముక్తి కలిగించి ప్రజా పాలన వైపు నడిపిస్తూ ప్రజా సంక్షేమం కోసం 6 గ్యారంటీలను అమలు పరుస్తూ రైతు రుణమాఫీ, రైతుభరోసా మరియు రైతు భీమా లాంటి సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ ప్రజల మన్ననలను పొందుతూ ప్రజా పాలన నడిపిస్తున్న మా ప్రభుత్వంపై గాని మా నాయకులపై గాని విమర్శలు చేయడం తగదన్నారు. ఈరోజు కేసీఆర్ లేకుంటే టీపీసీసీ అనేది ఉండునా అని మాట్లాడిన సునీతమ్మ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ ఎక్కడ ఉండునో నీవు ఎక్కడ ఉందువో గుర్తుంచుకో. అనునిత్యం ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజలే తన కుటుంబంగా ప్రజలే తన ఊపిరిగా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి బాగోగులు చూసుకుంటూ నాయకుడిగా కాకుండా సేవకుడిగా సేవలు అందిస్తున్నటువంటి మా నాయకుడు బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి మా గరీబోళ్ల లీడర్ ఆలేరును అన్ని రంగాలలో అభివృద్ధి చేయగల దమ్మున్న లీడర్ బీర్ల ఐలన్నని విమర్శించడం నీకు తగదన్నారు. మరొకసారి విమర్శించినట్లయితే నీకు తగిన బుద్ధి చెప్తాం ఖబర్దార్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బీర్ల అయిలయ్య ఖబర్దార్





**– కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు.**
**– స్పెక్ట్రా బాధితులపై ఎమ్మెల్యే బీర్ల స్పందించాలి.**
**– త్వరలో బాధితులతో ధర్నా.**
**– కాంగ్రెస్ కార్యకర్తల్లా పోలీసుల వ్యవహారం.**
**– బీర్ల అయిలయ్యపై విరుచుకు పడ్డ బీర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య**

తరంగాలు ఆలేరు ఆర్సీ :
కేటీఆర్, కేసీఆర్ పై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య ఫైర్ అయ్యారు. సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో ఒక్కనాడు జై తెలంగాణ అనని బీర్ల ఐలయ్య, ఉద్యమ నేత కేసీఆర్ ను నిందించడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. నీకు ఎమ్మెల్యే హోదా వచ్చిందంటే అది కేసీఆర్ పుణ్యమేనని గుర్తుంచుకోవాలన్నారు. రూ. కోట్లు వెచ్చించి యాదగిరిగుట్ట ను కేసీఆర్ అభివృద్ధి పరిస్తే ఇప్పుడొచ్చి కోట్ల అభివృద్ధి మీ బంధువులతో చేయిస్తున్న సంగతి ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చి 8 నెలలు గడుస్తున్నా గుట్టకు రూపాయి కేటాయించకపోవడం దారుణమని అన్నారు. స్పెక్ట్రా వెంచర్ లో మీరు చేసిన అక్రమాలు త్వరలో బయటకు తీస్తామని తెలిపారు. ఎంతో మంది అమాయకులు స్పెక్ట్రా వెంచర్ లో ప్లాట్లు కొనుగోలు చేసి, అవి దొరకక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. త్వరలో బాధితులతో గుట్ట లో ధర్నాకు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా పోలీసు లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణా తల్లి విగ్రహం వద్ద షెడ్డుల నిర్మాణాన్ని అడ్డుకున్న బీఆర్ ఎస్ కార్యకర్తలపై థర్డ్ డిగ్రీ ప్రదర్శించిన పోలీసులను సస్పెండ్ చేయాలని కోరితే స్పందన లేదన్నారు. వారిని చర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదన్నారు. బీర్ల ఐలయ్య తన ఇంట్లో రేవంత్ రెడ్డి పోటో కాదు, కేసీఆర్ పోటో పెట్టుకుని పూజించాలని సూచించారు.మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, పెరబోయిన సత్యనారాయణ, కో అప్షన్ సయ్యద్ బాబా, మిట్ట వెంకటయ్య, వార్డు అధ్యక్షుడు చిత్తర్ల బాలయ్య, అరే శ్రీదర్, కల్వకొలన్ శతీష్ భట్ట్, కన్న రాజు, తాళ్ళ రాజేశ్వర్ రెడ్డి, చిరంజీవి, నిమ్మనగోటి మల్లేష్, ఆకుల రాజశేఖర్, బిట్టు వెంకటేష్, మధుకర్, హజేజ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**–సబ్ఇన్స్పక్టర్ ఎస్ కృష్ణయ్య**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) సబ్ఇన్స్పక్టర్ ఎస్ కృష్ణయ్య విలేకరులతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల వీడియో కాల్స్ కు స్పందించరాదని, పండుగల సీజన్లో షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లకు వ్యక్తిగత వివరాలు ఇవ్వరాదని అన్నారు. సైబర్ నేరగాళ్లు చెప్పే మోసపూరిత మాటలను నమ్మరాదని, సైబర్ నేరాలకు గురైతే 1930 కి ఫోన్ కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. సైబర్ నేరగాళ్లు పంపే లింకులను క్లిక్ చేయరాదని, సందేశాలకు స్పందించరాదని తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ ,ఆర్థిక సహాయం

**–పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా**



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:
వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన జక్కి ముత్తమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ రాజేష్ ఖన్నా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుమారుడు జక్కి గోపాల్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ తో పాటు సంకినేని వెంకట్,కల్లెడ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ - ఎన్.యుజే) నూతన జిల్లా కమిటీ ఎంపిక

**–జిల్లా అధ్యక్షులుగా పంతం సురేందర్ నియామకం**



తరంగాలు న్యూస్ తొర్రూర్
తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ బుద్ధ భవన్ లో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ-ఎన్.యుజే) నూతన జిల్లా కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల, శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తూ, సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేయాలని సూచించారు. జర్నలిస్టులుగా అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసే విధంగా సంఘం నిరంతరం జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేయాలన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టులకు, సమాజంలో ఎలాంటి అవంతరాలు ఎదురైతే, వాటిని పరిష్కరించే దిశలో, సంఘ నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం నూతన మహబూబాబాద్ జిల్లా కమిటీని ఎంపిక చేయడం జరిగింది. తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా పంతం సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకరబోయిన నాగేశ్వర్, ఉపాధ్యక్షులుగా గాడిపల్లి సందీప్, సహాయ కార్యదర్శిగా పల్లె దేవేందర్, కోశాధికారిగా చెలిమెల్ల గణేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, చౌడారపు శ్రీనివాస్, అనంతుల రామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులుగా తాళ్లపల్లి మల్లేష్, గుగులోతు రమేష్, బూరుగు శ్రీకాంత్, గాదె కృష్ణ, మహమ్మద్ అదిల్ అన్వర్ లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామన్నారు.

# షానూర్ బాబాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గడ్డం నాగరాజు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు టీ జే యూ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలోని సుమంత్ కంటి హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని విజయవంతం చేసిన టీ జే యూ కుటుంబ సభ్యులకు , టీ జే యూ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబాకి ఆత్మకూరు టీ జే యూ మండల కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ , నోముల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# నూతన అవిష్కరణలకు వరంగల్ జిల్లా వేదిక కావాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
నూతన అవిష్కరణలకు వరంగల్ జిల్లా వేదిక కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరం నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆవిష్కరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు,కాలేజి యువకులు,ఆవిష్కరణ మీద ఆసక్తి ఉన్నటువంటి వారు వారి యొక్క ఆవిష్కరణ లు మూడు నిమిషాలు వ్యవధిలో వీడియో తీసి దిగువ తెలిపిన సెల్ నెంబర్కు 9100678543 వాట్సాప్ చేయాలని తెలిపారు. విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు, పాఠశాలలతో పాటు గ్రామాల్లోఈ కార్యక్రమం పై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఆ యొక్క ఇన్నోవేషన్ను తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వారు సెలెక్ట్ చేసి స్వాతంత్ర దినోత్సవం నాడు పెరేడ్ గ్రౌండ్లో వారి ఇన్నోవేషన్ ప్రదర్శనకు అవకాశం ఇస్తారు ఈ యొక్క అవకాశము గ్రామ, పట్టణ, మండల , జిల్లా పాఠశాల విద్యార్థులు, గైడ్ టీచర్ సహకారంతో మంచి ఇన్నోవేషన్స్ జిల్లా నుంచి రాష్ట్రానికి పంపి మన జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్ పి సీఈవో రామిరెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి , ఆర్డీఓ కృష్ణవేణి, జిల్లా సైన్స్ అధికారి ,జిల్లా కోఆర్డినేటర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిలువ ఉంచిన పిడిఎస్ బియ్యం పట్టివేత

**-మిర్యాలగూడ రూరల్ పోలీస్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ ఆలగడప గ్రామంలో సోమవారం సాయంత్రం 05.00గంటలకు అక్రమంగా పిడిఎస్ బియ్యం కలిగి ఉన్నారని నమ్మదగిన సమాచారంపై మిర్యాలగూడ రూరల్ పోలీసు స్టేషను డయల్ 100 డ్యూటీ సిబ్బంది ఆలగడప గ్రామంలోని జిల్లా అన్నమ్మ భర్త పాపయ్య అను వ్యక్తి తన ఇంటి వరండాలో పట్టాల కింద తెల్ల బస్తాలలో దాచి ఉంచిన ప్రభుత్వ రేషన్ షాపులకు సప్లై చేసే పిడిఎస్ బియ్యం సుమారు 5 క్వింటాలు అనగా (10 తెల్ల బస్తాలు) కలిగి ఉండగా వాటిని పట్టుబడి చేసి స్వాధీన పరుచుకొని డయల్ 100 సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు పరచమైనది. సదరు వ్యక్తి వివిధ తెల్ల రేషన్ కార్డుదారుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకొనుటకుగాను ఇంటి వరండా లో అక్రమంగా నిలువ పెట్టుకొనగా పట్టుబడి చేసి కేసు నమోదు చేయడం జరిగింది అని రూరల్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు

# విమర్శించే స్థాయి మీకు లేదు

**-తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డిని**
**-ఆలేరు నియోజకవర్గ ప్రజల ఆశాజ్యోతి**
**-బడుగు బలహీనర్గాల నాయకుడు**
**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యేబీర్ల ఐలయ్యని విమర్శించే స్థాయి కానీ హక్కు కానీ**
**-ఆలేరు మాజీ ఎమ్మెల్యే గోంగిడి సునీత మహేందర్ రెడ్డికి లేదు**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మరియు పీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మరియు ఆలేరు నియోజకవర్గ ప్రజల ఆపద్బాంధవుడు అన్న అంటే నేనున్నానంటు అను నిత్యం నిరుపేద ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజా సేవే లక్ష్యంగా అభివృద్దే ధ్యేయంగా నాయకుడిగా కాకుండా ఒక ప్రజా సేవకుడిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక భూమికను పోషిస్తున్న మా బడుగు బలహీన వర్గాల నాయకుడు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్నని విమర్శించే హక్కు గాని ఆ స్థాయి గాని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి లేదని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్నల నాయకత్వంలో 6 గ్యారెంటీలను అమలు చేసుకుంటూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన్న హామీ మేరకు ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత దేశ చరిత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసిఆర్, కేటిఆర్ లు రాష్ట్ర అభివృద్ధిని గాలి కోదిలి లక్షల కోట్ల రూపాయలు సంపాదించారని మొన్న జరిగిన అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా బుద్ధి రాలేదా అని ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు దాచు కోవడం దోచు కోవడమే తప్ప ఆలేరు నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మరియు ఆలేరు నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్నపై అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ఎరుకల హెమేందర్ గౌడ్, బందారపు బిక్షపతి గౌడ్ తదితరులున్నారు.

# నూతన ఆసుపత్రిలోఆగస్టు 1 నుండి ప్రజలకు వైద్య సేవలు అందించుటకు చర్యలు







**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**
**-ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
నర్సంపేట జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్మణం పూర్తయినందున ఆగస్టు 1 నుండి ప్రజలకు వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి నర్సంపేటలో 250 పడకల జిల్లా ఆసుపత్రి, వైద్య కళాశాల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య కళాశాల ఆసుపత్రి నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఇంకను మిగిలియున్న ఫీనిషింగ్ పనులలో వేగం పెంచి జులై 31 లోగా ఎట్టిపరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని అన్నారు.నర్సంపేట జిల్లా ఆసుపత్రికు అవసరమైన మొత్తం ఎక్విప్మెంట్, ఫర్నిచర్ త్వరితంగా సమకూర్చు కొవాలన్నారు. సమీపంలో వెళుతున్న మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా ఆసుపత్రికు మంచినీటి సరఫరా కల్పించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రొఫెసర్ రాంకుమార్ రెడ్డి పర్యవేక్షణలో సారధ్యంలో ఏడు కమిటీలను నియమించి కేటాయించిన ఆయా పనులను సకాలంలో పూర్తి అయ్యేలా పర్యవేక్షిస్తూ ఎప్పటికపుడు నివేదించాలని అన్నారు. నర్సంపేట ప్రాంత చుట్టుప్రక్కల గ్రామాల్లో నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభం పై ఆశా వర్కర్ల, పంచాయతీ సిబ్బంది ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీవో కృష్ణవేణి కళాశాల ప్రిన్సిపల్ కిషన్, టిజిఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, బ్యాంక్ మేనేజర్ రాజు, నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి ప్రిన్సిపల్ గోపాల్, మిషన్ భగీరథ ఈఈ వెంకట్రామణ రెడ్డి, మెటర్నిటీ హాస్పిటల్ పిఓ పద్మశ్రీ అసోసియేట్ ప్రొఫెసర్లు రమేష్, ఉషారాణి, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు**
ప్రజావాణి దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.కలెక్టరేట్ కన్వరెన్స్ హాల్ లో సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద , జడ్పీ సీఈవో రాంరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ సమస్యల పై వివిధ శాఖలకుసంబంధించిన మొత్తం దరఖాస్తు లు 123 వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిశీలించి ఎండార్స్ చేసి ఇస్తూ పరిష్కరించేందుకు వీలున్న దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి లో ఎక్కువ మొత్తం వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి 74, లీడ్ బ్యాంక్ 6, జిల్లా పంచాయితీ శాఖ 8, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 8,జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ 3 లు గా ఉన్నాయని, వివిధ శాఖల దరఖాస్తులు 24 ఉన్నాయని వాటిని పరిష్కరించుటకూ వీలు లేని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తు దారుడికి వివరించే ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారులు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలనే ముఖ్య మంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మీసేవ కేంద్రాలకు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకుంటున్నారో అన్న విషయాన్ని పరిశీలించాలని అన్నారు. వివిధ మండలాల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని మీసేవ కేంద్రాలలో తరచుగా తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు.ప్రజావాణి వేదిక గా జిల్లా కలెక్టర్ చే ఇంటింటా ఇన్నోవేషన్ గోడ పత్రికనువిడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# స్మిత సభర్వాల్ వికలాంగ సమాజానికి క్షమాపణ చెప్పాలి


**-లోడి ధనుంజయ్య గౌడ్**
**వి ఎచ్ పి యస్ జిల్లా కో కన్వీనర్**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : వికలాంగులకు ఐ ఏ ఎస్ లలో రిజర్వేషన్ ఎందుకు అంటూ ట్విట్టర్ లో వికలాంగులపై వెకిలి రాతలు రాసిన ఐ ఏ ఎస్ స్మిత సభర్వాల్ తక్షణమే వ్యాఖ్యలు వెనక్కు తీసుకుని వికలాంగులకి క్షమాపణ చెప్పాలి అని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి యస్ )జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎఎస్ అవ్వాలంటే దేహదారుఢ్యంతో ఏంపని ??,పరిపాలన వ్యవస్థ పట్ల అవగహన రాజ్యాంగ స్ఫూర్తి ఉంటె సరిపోతుంది,సివిల్స్ లో వికలాంగుల రిజర్వేషన్ ఎందుకు అంటూ అవహేళనగా మాట్లాడడం హేయమైన చర్య అని వారికి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యం లేదని మాట్లాడం వారిపట్ల తన అక్కసును తెలియపరుస్తుంది అని ఇప్పుడు ఇప్పుడే వికలాంగుల సమాజం కూడా ఐఎఎస్ అధికారులుగా రానిస్తున్నారు అని ఒక సీనియర్ ఐఎఎస్ అధికారిగా మాట్లాడడం ముమ్మాటికీ వారిపట్ల నిర్లక్ష్యం వివక్ష కనబరుస్తుంది అని ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో వారిపట్ల ఒక సంకుచిత స్వభావం ఏర్పడే అవకాశం ఉన్నదీ అని ఇప్పటికైనా స్మిత సభర్వాల్ వికలాంగుల సమాజానికి క్షమాపణలు చెప్పి తన అనుచిత వాక్యాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి ఈ అంశంపై స్పందించి రాజ్యాంగబద్దంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. లేకుంటే వికలాంగుల ఆత్మగౌరవం కోసం వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి యస్ ) వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తామని అన్నారు.


# వర్షాల దృష్ట్యా ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ...**
**-అత్యవసర సహాయార్ధం కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీనంబర్లు వరంగల్ జిల్లా కలెక్టరేట్ 1800 425 3434, 9154225936 హన్మకొండ కలెక్టరేట్ 1800 425 1115, జిడబ్ల్యు ఎంసీ 1800 425 1980, 9701999676 , విద్యుత్ 1800 425 0028 లకు సంప్రదించండి..**
**-జూమ్ ద్వారా వరంగల్, హన్మకొండ, జిల్లా కలెక్టర్లు, సిపి, డిసిపి, అదనపు కలెక్టర్, జిల్లా, మండల అధికారులతో సమీక్షించిన మంత్రి కొండా సురేఖ**



వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు
జిల్లాలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వచ్చే 3 రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ అధికారులను ఆదేశించారు.సోమవారం మంత్రి వరంగల్ క్యాంప్ కార్యాలయం నుండి హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు, సిటీ పోలీస్ కమిషనర్, ,జిడబ్ల్యు ఎంసీ కమిషనర్,అడిషనల్ కలెక్టర్లు డిసిపిలు, సంబంధిత శాఖల జిల్లా మండల అధికారులు, తాసిల్దార్లతో జూమ్ ద్వారా సమావేశం నిర్వహించి సమర్ధవంతంగా నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉంటూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారులకు సూచించారు.జిల్లాలోని అన్ని చెరువులు నిండి ఉన్నందున, ఆయా లోతట్టు ప్రాంతాల్లో ముందస్తుగా పునరావస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తాసిల్దారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.జలమయమయ్య ప్రాంతాలలో నిర్వాసితులైన ప్రజలకు భోజనం, వృద్ధులకు పండ్లు,పిల్లలకు ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలన్నారు.చెరువులు నిండి వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని లు గ్రామాలు జల మాయమయ్యే ప్రాంతాల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉద్ధృతితో రోడ్లు తెగిపోయిన ఉదృతంగా ప్రవహించిన ఆయా ప్రాంతాల్లో ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని బ్యారికలు ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల బారిన పడకుండా చూడాలన్నారు.వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని, కావున రోడ్డు రవాణా విద్యుత్ సరఫరా లో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు కుంటలు లోని నీటిమట్టలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేస్తూ క్లోరినేషన్ చేపట్టాలన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు.వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పారిశుద్ధ్య ఆరోగ్య సమస్యల పరంగా మరింత క్లిష్టమైనవి అని, అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి గాని జిల్లా కలెక్టర్ల దృష్టికి గాని తీసుకురావాలని మంత్రి కొండా సురేఖ సూచించారు.అత్యవసర సహాయం కొరకు ప్రజలు వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టరేట్ 1800 425 3434, 9154225936, 1800 425 1115 గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 1800 425 1980, 9701999676 , విద్యుత్కు సంబంధించిన సమస్యలను పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో 1800 425 0028 ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలని మంత్రి కొండా సురేఖ కోరారు.ఈ జూమ్ మీటింగ్ లో వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పీ ప్రావీణ్య, వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా,జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీలు, డి ఎం హెచ్ ఓ, జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా అగ్నిమాపక నివారణ అధికారి, బల్దియా, కుడా, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, జిల్లా, మండల అధికారులు తాసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి





**- సిఐటియు.కలెక్టరేట్ ఎదుట ధర్నా**

తరంగాలు/ఖమ్మం ప్రతినిధి /
తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఆశా వర్కర్లకు 15 రోజులు సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు, 2024 ఫిబ్రవరి 9న ఆరోగ్యశాఖ కమిషన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషికాలను రూ. 18,000/- పెంచి ఫిక్స్ వేతనం ఇవ్వాలి. ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి. బీసీజీ సర్వే, వాక్సినేషన్ కు పనికి తగ్గ వేతనం నిర్ణయించాలి. ఒకవేళ నిర్ణయించకపోతే ఈ పనిని రద్దు చేయాలి. గతంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆశలకు 50 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల పెంచాలి. ఆశాలకు ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలి. మూడు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలి. క్వాలిటీతో కూడిన యూనిఫామ్స్ ప్రతి సంవత్సరం అందించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు జల్లారం మంగ, కార్యదర్శి అమలా, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణాలు చేపట్టండి


**-లోక్ సభ బడ్జెట్ సమావేశాల్లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:
రాష్ట్రంలో నిర్వహణలో హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఒక్కటే ఉందని, మూడు కొత్తగా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, మూడు బ్రౌన్ ఫీల్డ్ విమానాశ్రయాలు నిర్మించాల్సిన అవసరం ఉందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం కాగా.. ఎంపీ విమానాశ్రయాల అంశం మీద మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం, జక్రాన్ పల్లి నిజామాబాద్ జిల్లా, మహబూబాబాద్ జిల్లాల్లో నిర్మించాల్సి ఉందని తెలిపారు. బ్రౌన్ ఫీల్డ్ కు సంబంధించి మామునూరు- వరంగల్ అర్బన్ జిల్లా, బాసత్ నగర్ పెద్దపల్లి జిల్లా, ఆదిలాబాద్ జిల్లాలో వినియోగంలోకి తేవాలని కోరారు. హైదరాబాద్ నుంచి ఎక్కువ దూరంలో ఉన్న జిల్లాల కోసం కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని గుర్తు చేశారు.ఎయిర్ పోర్టు అథారిటీ గతంలోనే భూ పటిష్టత, సాంకేతిక, ఇతర సర్వేలన్నీ పూర్తి చేసి.. ఆమోదం తెలిపిందని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు స్పందించి వీలైనంత త్వరలో తెలంగాణలో ఎయిర్పోర్టుల నిర్మాణం చేపట్టాలని, కనీసం రెండు వరకు పూర్తి చేయాలని ఈ సందర్భం గా ఎంపీ రఘురాంరెడ్డి కోరారు.

# బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేత

**-భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మండల శాఖ ఆధ్వర్యంలో**



ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా స్థానిక తాహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బీజేపీ రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు శ్రీ గంధ మల్ల ఆనంద్ గౌడ్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణగౌడ్ ఆదేశాల మేరకు సోమవారం వలిగొండ మండలం ఓబీసీ మోర్చ అధ్యక్షులు వేలిమినేటి వెంకటేశం అధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఓబీసీ మౌర్చ కార్యదర్శి కూరపాటి శ్రవణ్ కుమార్ హాజరైనారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాక ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ను ప్రకటించిన తర్వాత అబద్ధపు హామీలతో బిసి ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ,బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం బీసీలను అణిచివేతే విధంగా వ్యవహరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల బీసీలను ఐక్యం చేసి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్,అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ,సీనియర్ నాయకులు కనతాల అశోక్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్,స్థానిక మాజీ ఉప సర్పంచ్ మైసోల్ల మచ్చగిరి, ఓబీసీ మోర్చా మండల నాయకులు పాతకోట నరేష్,నాగెళ్లి పాండు ఎల్లంకి మురళి, మండల ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేష్, వట్టిపల్లీ సంతోష్, మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేష్,కిసాన్ మోర్చా నాయకులు మంద నరసింహా, బీజేవైఎంజిల్లా,మండల నాయకులు బొంగమట్ల మహేష్,దంతూరి అరుణ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త రామ చంద్రు,రావుల పద్మా రెడ్డి,ఆవుల శ్రీనివాస్, ఎర్రబోలు జంగయ్య, బుంగమట్ల పెద్ద మహేష్,కట్టభిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# మహానగరానికి మరో మణిహారం భద్రకాళి బండ్


**- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని**




తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:
హైదరాబాద్ తరువాత రెండవ అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్, హన్మకొండ, కాజీపేట నగరాలకు మణిహారంగా ఉన్న భద్రకాళి బండ్ అభివృద్ధి పనులు శరవేగంగా జరపాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున నగర మేయర్ గుండు సుధారాణితో కలసి వర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను మరియు జరుగుతున్న మరత్తులను పరిశీలించారు.బండ్ నిర్మాణంలో ఎలాటి ఒడిదొడుకులు లేకుండా చూడాలని సూచించారు.పోతన నగర్ భద్రకాళి చెరువు చివరకు ఉన్న గండి వెడల్పు మరత్తులను పరిశీలించారు,మత్తడి ప్రదేశాల్లో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు.

# రైతులు ఆందోళన చెందొద్దు...

-కొన్ని చిన్న సమస్యల వల్ల ఆలస్యం జరుగుతుంది...
-రుణ మాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించండి...
-ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రుణమాఫీ నగదును రైతులకు అందజేస్తాం...
-టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు...
-ఆన్లైన్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి....
-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...







తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫి లో భాగంగా పాక్స్ వర్ధన్నపేట,రాయపర్తి, కొలన్ పల్లి సొసైటీ పరిదిలోని రుణ మాఫీ అయిన పలు గ్రామాలకు చెందిన 44 మంది రైతులకు 34 లక్షల 20 వేల రూపాయల కొత్త పంట రుణాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న అర్థికస్థితిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ కార్యకలాపాలకు స్థిరంగా ఉండే విద%శీ%గా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కోసం ఋణ మాఫీ అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు.రుణ మాఫీ ద్వారా రైతులకు చేరినటువంటి డబ్బులను త్వరగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రుణ మాఫీ కాని రైతుల ఎవరైతే ఉన్నారో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు,కొన్ని చిన్న సమస్యల వల్ల ఆలస్యం జరుగుతుంది అంతేకానీ వేరే కారణాలు ఏమి లేవని చెప్పారు.రైతు రుణమాఫీ విషయంలో రాష్ట్ర సహకార బ్యాంకులు అన్ని నిబంధనల మేరకు పని చేస్తాయని ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రుణమాఫీ నగదును రైతులకు అందజేయనున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ...రుణమాఫీ విషయంలో ఆన్లైన్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను కోరారు. దేశ చరిత్రలోనే రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. రుణ మాఫీ కానీ రైతులు నేరుగా వ్యవసాయ అధికారుల దగ్గరికి వెళ్తే సమస్యను వెంటనే పరిష్కరించి రుణ మాఫీ అయ్యే విధంగా అధికారులు చర్యలు చేపడతారని తెలిపారు.ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాంక్ సిబ్బంది రైతులకు సహకరించాలని అన్నారు.ఈ రుణ మాఫీ ప్రక్రియ పూర్తి స్థాయిలో రైతులకు చేరేలా అధికారులు ఎప్పటికపుడు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, వర్ధన్నపేట ప్యాక్స్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, రాయపర్తి ప్యాక్స్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, కోలన్ పల్లి ప్యాక్స్ చైర్మన్ వెంకట్ రెడ్డి ,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, బ్యాంక్ మేనేజర్ సమత, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు సురేష్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు రైతులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఆసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు
## సెల్ఫ్ అసెస్మెంట్ మాటున తతంగం

-నర్సంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమాలు ఇవిగో
-మామూలుగైతే పదివేలు.. ఈ రిజిస్ట్రేషన్లకు లక్షల్లోనే వసూళ్లు
-అవినీతి పర్వంలో మునిసిపాలిటీ అధికారుల భాగస్వామ్యం

తరంగాలు /వరంగల్ జిల్లా ప్రతినిథి

గతంలో ప్రభుత్వా లు పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూముల కొనుగోలు, అమ్మ కాలపై నిషేధం ఉన్నా.. నర్సంపేటలో మాత్రం విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. నర్సంపేట మునిసిపాలిటీ పరిధిలోని పలు సర్వే నెంబర్లలోని అసైన్డ్ ల్యాండ్లకు అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరిగిపోతున్నాయి. నర్సంపేట, ఖానాపూర్ మండలాల్లో అసైన్డ్ ల్యాండులు ఉన్నాయి. గత పదేళ్లకాలంలో నర్సంపేట పట్టణ భూములకు విపరీత మైన డిమాండ్ ఏర్పడింది. దీంతో అసైన్డ్ భూములపై కన్నేసిన కొంతమంది రియల్టర్లు అసైన్డ్ భూములకు రెవెన్యూ రికార్డులు సృష్టింపజేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో నర్సంపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. సాధార ణంగా ఒక్కో ఫైలుకు ఐదు వేల వరకు పైకం విధిస్తున్న అధికారులు.. అసైన్డ్ భూముల వ్యవహారంలో మాత్రం ఏకంగా లక్షల్లో లంచాలు గుంజుతూ.. అక్రమంగా రిజిస్ట్రేషన్లు కానిచ్చేస్తున్నారు.గుట్టుచప్పుడుగాకుండా సాగుతున్న ఈ తతంగంతో అక్రమార్కులు అందినకాడికి దండుకుంటున్నట్లు అత్యంత



విశ్వసనీయ సమాచారం.నర్సంపేట మునిసిపాలిటీ పరిధిలోనర్సంపేట మునిసిపాలిటీ శివారులోని వందలాది ఎకరాల భూమి అసైన్డ్ ల్యాండ్ అన్యాక్రాంతమవుతూ వస్తోంది. గతంలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూమిని చాలా తక్కువకు కొనుగోలు చేస్తున్న రియల్టర్లు సదరు భూమిని ప్లాట్లుగా మార్చేస్తున్నారు. అసైన్డ్ భూమిలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ చేయాలంటూ మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుంటూ సమర్పిస్తున్న సెల్ఫ్ అసెస్మెంట్నే రిజిస్ట్రేషన్ అధికారులు ప్రామాణికంగా తీసుకుంటున్నారు దరఖాస్తుదారుడి ఏరియా,ప్రాంత వివరాల ఆధారంగా అసైన్డ్, ప్రభుత్వ భూముల్లో పరిధిలో ఉందా అన్న విషయం పరిగణలోకి తీసుకోకుండానే రిజిస్ట్రేషన్లు కానిస్తుండటం గమనార్హం. వాస్తవానికి గతంలోనూ ఇలాంటి రిజిస్ట్రేషన్లు జరుగుతున్నట్లుగా ఆరోపణలు బలం గా వినిపించాయి. శాఖపరమైన ఎంక్వయిరీ జరగకుండా తప్పించుకున్న అధికారులు... గత కొంతకాలంగా ఇబ్బడి ముబ్బడిగా రిజిస్ట్రేషన్లు చేసేస్తున్నట్లు సమాచారం. అక్రమాల పర్వంలో ఇంటర్ లింక్..భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తప్పకుండా ప్రభుత్వ భూమి కాదని నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. అనుమానం కలిగితే ఎన్ వోసీ తెప్పించుకోవాలి. కానీ నర్సంపేట సబ్ రిజిస్ట్రార్ ఇవేమీ చేయకపోవడం అనేక అనుమానాలను రేకెత్తిస్తోంది. మునిసిపాలిటీకి- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులకు అక్రమాల్లో ఇంటర్ లింక్ కనిపిస్తోంది. ఇంటి నెంబర్లు కేటాయించే సమమయంలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలి. ప్రభుత్వ భూమిలో నిర్మాణం జరిగిందా..? ప్రైవేటు ల్యాండా? నిర్ధారణ చేసుకోవాల్సి ఉంది. కానీ అదేం జరగడం లేదు. ఆ మాట కొస్తే అసలు ఖాళీ స్థలాలకే ఇంటి నెంబర్లు జారీ చేసిన ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి. వాస్తవానికి మొదటగా సంబంధిత ఇంటి యజమాని మీసేవాలో ఇంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకుంటాడు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుంటున్నారు. ఆ డాక్యూమెంట్స్ సాయంతో మునిసిపల్ అధికారులను కలుస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఆధారంగా ఇంటి నెంబర్లను కేటాయిస్తున్నామని వెల్లడిస్తూ.. అక్రమాల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుండటం గమనార్హం.

# బలవంతపు భూకబ్జా, అక్రమ నిర్మాణం పై చర్యలు లెవా

-కుల సంఘాలు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి
-సానుకూలంగా స్పందించిన కలెక్టర్
- మున్సిపల్ కమిషనర్ కు రాత పూర్వక సూచనలు





బలవంతంగా భూమి కబ్జా చేయడమే కాకుండా అక్రమంగా నిర్మాణాలు కొనసాగిస్తున్న వైనంపై సోమవారం బాధితులతో కలిసి పలు కుల , ప్రజా సంఘాలు , పార్టీల నాయకుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని సమర్పించారు. గతంలోనే తాము వినతిపత్రాన్ని సమర్పించిన విషయాన్ని గుర్తు చేస్తూ , అక్రమ నిర్మాణంపై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ , మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వెంటనే ఫోన్ చేసి , యధాతథ స్థితిని అమలు చేయమని పేర్కొన్నారు . ఈ మేరకు జిల్లా కలెక్టర్ వినతి పత్రంపై రాతపూర్వక సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ. కృష్ణారావు , అఖిలభారత యాదవ సంఘం నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్ , కార్పొరేటర్ మలీదు జగన్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు యాదవ్ , టిఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసరయ్య ,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిన మధు గౌడ్, హెచ్ఆర్సీ అధ్యక్షుడు మురళీధర్ , యూనిటీ ఆఫ్ మాల బాధ్యులు చింతల రవి, నీరుడు రాంబాబు , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు రవిచంద్ర చౌహన్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , నాయకులు భూక్యా శ్రీనివాస్ నాయక్ , గుగులోతు రవీందర్ నాయక్ , బి ఆర్ ఎస్ నాయకులు పగడాల నరేందర్ , మందడపు శంకర్రావు , బి ఎస్ పి జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు చెరుకుపల్లి నాగేశ్వరరావు ,మిరియాల నాగరాజు ,రజక సంఘం నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు , టీడీపీ నాయకులు మీగడ రామారావు యాదవ్, వడ్డెర సంఘం నాయకులు దేవళ్ల నాగేశ్వరరావు ,, మహాత్మా జ్యోతిబా పూలే ఐడియాలజీ సొసైటీ నాయకులు స్వరూప రెడ్డి ,ధనలక్ష్మి యాదవ్ , కనకం లక్ష్మి , వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి, నాయకులు జ్యోతి ,స్పందన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు తాడోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ప్రారంభానికి నోచుకోని మరుగుదొడ్లు

-ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
-శిధిలావస్టకు చేరుతున్న ప్రారంభించని అధికారులు

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా,తల్లాడ

ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి తల్లాడలోని మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు.అవి నిర్మాణం జరిగి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదు. మండల కేంద్రానికి ప్రజలు నిత్యం వేలాదిగా వస్తు పోతుంటారు. అదేవిధంగా ప్రధాన కార్యాలయాలు మండల పరిషత్, తహసిల్దార్, పోలీస్ స్టేషన్, బ్యాంకులు, వ్యవసాయ శాఖ, మీసేవా, ప్రధాన కార్యాలయాలన్నీ ఆ ప్రాంతంలోనే



ఉన్నాయి. దీంతో నిత్యం ప్రజలు భారీగా వస్తూ పోతుంటారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలోని మొదటిసారిగా ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. కానీ వాటిని ప్రారంభించకపోవడంతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నిర్మించిన భవనాలు శిధిలవస్థకు చేరుతున్నాయి. ఇప్పటికే భవనాలు పగుళ్లు రావడంతో వీటిపై ప్రజలు నాణ్యత పై పలు రకాలుగా ప్రచారాలు చేస్తున్నారు. వీటిని ప్రారంభించడానికి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారోనని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# వరద ఉధృతి తగ్గినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**-అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి రెవెన్యూ మున్సిపల్ అధికారులతో నాలాల పరిశీలన**

వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

ప్రస్తుతం వర్షాలు, వరద ప్రమాదం తగ్గినప్పటికీ ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.సోమవారం ఆమె అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రెవెన్యూ మున్సిపల్ అధికారులతో కలసి వరంగల్ పట్టణంలోని బొందివాగు, కొలంబో ఆసుపత్రి ప్రాంతం, చిన్న వడ్డేపల్లి చెరువులో వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు మధ్యాహ్నం నుండి వర్షాలు కురవడం లేదని , వరద ప్రమాదం తగ్గినప్పటికీ ప్రజలు, అధికారులు వచ్చే రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు ముట్టుకోకుండా, అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే రెవిన్యూ, పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు. పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని, తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3434, 1809 425 1980 లకు సంప్రదించాలన్నారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ లో మహమ్మద్ ఇక్బాల్ నాగేశ్వరరావు, మున్సిపల్, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మృతుని కుటుంబానికి ఎమ్మార్పీఎస్ వారి సహాయం



తరంగాలు /సంగెం

మండలంలోని మొండ్రాయి గ్రామంలో మృతుడు ఏడాకుల లింగమూర్తి పది రోజుల క్రితం కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగింది లక్క మారి కాపు కుటుంబానికి చెందిన ఏడాకుల లింగమూర్తి కడు పేదరికంలో ఉన్నాడు తన భార్య తన కొడుకు తన కుటుంబానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరిగింది ఇటి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పరికి యాకయ్య ఎమ్మార్పీఎస్ మరియు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పరీకి యకయ్య పరికి రాజు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పరికి ఏలియా చాతాళ్ళ సారయ్య పరికి రాములు చాతాళ్ళ మురళి , చంద్రమౌళి పరికి దయాకర్ పరికి కిషన్ వేల్పుల కుమారస్వామి పరికి హరికృష్ణ గాలి రాజేందర్ పరికి నవీన్ చాతాళ్ళ పెదబాబు చిన్నబాబు వేల్పుల రమేష్ తదితరులు పాల్గొని చనిపోయిన లింగమూర్తి కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది ఇంకా ఆ కుటుంబానికి ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి అయినా ఎమ్మార్పీఎస్ ముందంజలో ఉంటదని రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాళ్ళ రమేష్ మాదిగ తెలియజేయడం జరిగింది.

# జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి పై ఎసిబి విచారణ జరపాలి

**-ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్**
**-గ్రీవేన్ సెల్ లో విద్యార్థి,యువజన సంఘాల ఫిర్యాదు**



తరంగాలు/హన్మకొండ ప్రతినిధి

జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవిపై వస్తున్న అవినీతి ఆరోపణలపై,అక్రమ సంపాదనపై వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థి, యువజన సంఘాలు సోమవారం రోజు జిల్లా కలెక్టరేట్ లో జరిగిన గ్రీవెన్ సెల్ లో ఫిర్యాదు చేశారు. హరి కోట్ల రవి పై ఎసిబి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రతి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో తమ అనుచరులను పెట్టుకోని అక్రమ లావాదేవీలకు, ఏజెంట్ దందాలకు పాల్పడుతున్నారని, అడ్డు వచ్చిన వారిని బెదిరిస్తున్నారని తెలిపారు. ఆఫీసులో కూడా అందుబాటులో ఉండడం లేదని, ప్రజల సమస్యలపై స్పందించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల వార్తా పత్రికల్లో కూడా రిజిస్ట్రార్ పై ఆరోపణలు వచ్చాయని, అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని తెలిపారు. కావున వెంటనే రిజిస్ట్రార్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, అవినీతి ఆరోపణలపై విచారణ జరపి, రిజిస్ట్రార్ హరి కోట్ల రవిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎమ్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్, టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునీల్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కాడపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మొరిపిరాలలో ఈ ఏన్ టీ , డెంటల్ సమస్యలపై బీబీనగర్ ఎయిమ్స్ మెడికల్ క్యాంప్ నిర్వహణ





తరంగాలు ,ఆలేరుఆర్సీ

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండలం మొరిపిరాల గ్రామంలో ఈ ఏన్ టీ, డెంటల్ సమస్యలపై బీబీనగర్ ఎయిమ్స్ వారు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.మెడిసిన్ అందజేయడం జరిగింది.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశం అందరూ ఉపయోగించు కోవాలని ఈ క్యాంప్ కు హాజరైన యం పి డి వో ఎండీ నిరంజన్ వలీ అన్నారు. మెడికల్ క్యాంప్ లో బీబీనగర్ ఎయిమ్స్ నుండి మెడికల్ యూనిట్ ఫ్యాకల్టీ ఇంచార్జ్ డా,, భూస్కాన్ కాంబ్లె,డా,, భరత్,డా,, వెంకటేష్,ఈ ఏన్ టీ టీమ్: నమిత్ కాంత్ సింగ్, డా క్రిష్ణ మేధా,డెంటల్ టీమ్ :ఫ్రీజో క్షేవియర్,డా,, హిమబిందు,ఎం ఎస్ డబ్ల్యూ సాయిప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ చంద్ర శేఖర్, ఫార్మాసిస్ట్ అనూష లతో పాటు స్థానిక మండల ప్రభుత్వ ఆసుపత్రి నుండి డాక్టర్ స్వాతి, సూపర్ వైజర్ మరియమ్మ, గ్రామ కార్యదర్శి ఆంబోజు శేఖర్, ఎఎన్ఎంలు హేమ, అలివేల, ఆశ వర్కర్స్ ఇంద్రపల్లి వనజ,పద్మజ, శశిరేఖ, భాగ్యలక్ష్మీలు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండండి





**-నగర మేయర్ గుండు సుధారాణి**
**-కమిషనర్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన**
**-భారీ వర్షాల నేపథ్యంలో అధికారులకు పలు సూచనలు చేసిన మేయర్**





వరంగల్ జిల్లా బ్యూరో తరంగాలు

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.సోమవారం గ్రేటర్ వరంగల్ నగర పరిధి లోని పలు ప్రాంతాలలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వర్షభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా 12 మోరీలు, పోతన నగర్, విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంతాల్లో గల నాలాలు, భద్రకాళి ఆలయం కు వెళ్ళే నాలా ప్రవాహ తీరు, కాపు వాడ వైపు గల భద్రకాళి మత్తడి, పెద్దమ్మ గడ్డ నాలా, చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతాలలో నీటి నిల్వ స్థితి గతులను, నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూఎన్ ఎన్ నగర్ భట్టుపల్లి ప్రాంతాల నుండి వచ్చే వరద నీరు బొంది వాగు మీదుగా భద్రకాళి చెరువులో కలుస్తున్నందున అట్టి ప్రాంతంలో నాలా విస్తీర్ణం తక్కువగా ఉండటం వల్ల సంతోషిమాత కాలనీ ఎన్టీఆర్ నగర్, సాయి నగర్, బృందావన్ కాలనీ ప్రాంతాలు మునిగే అవకాశం ఉన్నందున కచ్చా కాలువ ద్వారా నీరు చెరువులోకి వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కాపు వాడ వైపు గల భద్రకాళి మత్తడి పరిశీలన క్రమం లో ఇక్కడినుండి అలంకార్ వైపు నీరు వెళ్ళే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలు మునగకుండా ముందస్తుగా చేపట్టాల్సిన జాగ్రత్తలను మేయర్ అధికారులకు తెలియజేశారు. పెద్దమ్మ గడ్డ ప్రాంతంలో నాలా వంకరగా వెళ్తుందని దాన్ని సవరించాలని అధికారులకు సూచించారు. పోతన నగర్ లో పర్యటించిన క్రమంలో చెరువు కట్టకు ఏమైనా దెబ్బతిన్న ప్రాంతాలు ఉంటే తక్షణమే సరిదిద్దే చర్యలు చేపట్టాలని, వరంగల్ చిన్న వడ్డేపల్లి జలాశయం లో నీటి ప్రవాహ తీరు ను పరిశీలించి కాలనీలు ముంపు ప్రభావ పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకొని చేపట్టాల్సిన చర్యల పై అధికారులకు మేయర్ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర కృష్ణా రావు సిఎంహెచ్ఓ డా. రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఈ ఈ లు రాజయ్య, శ్రీనివాస్ డి ఈ లు రవికుమార్, రవికిరణ్, రంగా రావు ఏ ఈ లు హరికుమార్, కార్తీక్, సతీష్, శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనకు ఏకాగ్రత,పట్టుదలతో కృషిచేయాలి

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్ తెలంగాణ వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రంలో గ్రూప్-1 ఉద్యోగార్థులకు చేపట్టిన ఉచిత శిక్షణా తరగతులు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలకు అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి కలెక్టర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు.సిలబస్ ను అనుసరించాలని అన్నారు.ఒకరినొకరు సహకరించుకోవాలని,తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని అన్నారు.ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు.నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు,వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని,సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు.లక్ష్య సాధనకు వనరులు ఎప్పుడు అడ్డంకి కాదని తెలిపారు.వనరులు సృష్టించుకోవాలని, అవకాశాలు విజయానికి మెట్టుగా మలచుకోవాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ ఉద్యోగార్థుల సందేహాలు నివృత్తి చేశారు.ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.





తరంగాలు
Tharangalu Daily News Paper

# జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చెయ్యండి

**-ఆశించే స్థాయి నుంచి...శాసించే స్థాయికి బీసీలు ఎదగాలి**
**-దేశమంతా బీసీ ఉద్యమం..ఢిల్లీ కోటపై బహుజన జెండా ఎగేరయ్యాలి**
**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
బీసీలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలనే సంకల్పంతో దేశమంతా బీసీ ఉద్యమాన్ని విస్తరించి,ఢిల్లీ కోటపై బహుజన జెండాను ఎగురవేసేందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఉద్యమాలు కొనసాగుతున్నాయని, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఆగస్టు 7న పంజాబ్ లోని అమృత్ సర్ లో జరిగే అఖిల భారత జాతీయ ఓబిసి 9వ మహాసభ వాల్ పోస్టర్ ను సోమవారం రోజు హన్మకొండ లోని బాలసముద్రంలో గల ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. మన చెమట చుక్కల ద్వారా మన నెత్తుటిని చిందించి దేశ సంపదను సృష్టించే మనం,అన్ని రంగాల్లో వెనుకబడడానికి కారణం చట్టసభల్లో రిజర్వేషన్లు లేకపోవడమేనన్నారు. దేశ జనాభాలో 60 శాతంకు పైగా ఉన్న మనం, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రాతినిధ్యం లేకపోవడంతో మనం అడుక్కునే స్థాయికి దిగజారితే, అర శాతం ఉన్న అగ్రవర్ణాలు అధికారం అనుభవిస్తూ, అన్ని రంగాలను వారి గుప్పిట్లో పెట్టుకున్నారన్నారు. బీసీ అంటే బ్యాక్వర్డ్ క్లాస్ అని మనలను ఎప్పటికీ వెనకకు నెట్టివేస్తున్నారని, బీసీ అంటే ఒక బిగ్గెస్ట్ క్యాస్ట్ అని, బ్రిలియంట్ క్యాస్ట్ అని, బెస్ట్ క్యాస్ట్ అని ప్రపంచానికి చాటిచెప్పేలా బీసీ లోకమంతా కంకణ బద్ధులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యా, ఉద్యోగాలలో బీసీలకు రావాల్సిన వాటాను బీసీలకు ఇవ్వాలని, బీసీలకు విధించిన క్రిమిలేయర్ రద్దు చేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టి, రిజర్వేషన్లలో మేమెంతో మాకు అంతా వాటా కల్పించాలని, మండల్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు పరచాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు కోటా విధించాలి అనే నినాదంతో హాలో బీసీ..చలో అమృత్ సర్ కార్యక్రమంతో 9వ అఖిలభారత జాతీయ ఓబీసీ మహాసభను ఆగస్టు 7న నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ సోదరులు, బీసీ యువత, బీసీ విద్యార్థులు, బీసీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ ఓబీసీ మహాసభ ను విజయవంతం చేయాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు తాళ్ల సంపత్ కుమార్, కాసగాని అశోక్ గౌడ్, పంజల మధు, దాడి రమేష్ యాదవ్, కురిమిళ్ల శ్రీనివాస్, తాళ్లపెల్లి రమేష్, కదారి అనిల్, పంజల జ్ఞానేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించి, ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ డాక్టర్లపై మండిపడ్డారు. సోమవారం కలెక్టర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, ఫార్మసీ, వార్డులు పరిశీలించారు.రోగుల సహాయకులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. రోజుకు సరాసరి పేషంట్ల వివరాలు, ఏ బాధలతో ఎక్కువగా వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల అందుబాటును అడిగి, ఫార్మసీ వద్ద గుంపులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మందుల స్టాక్ వివరాలు పరిశీలించారు. ఎన్ని రకాల వ్యాక్సిన్ లు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ యూనిట్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నది, ఇడిడి రిజిష్టర్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని, గర్భిణులకు ముందస్తుగా సాధారణ ప్రసవాలకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన చేయాలని ఆయన అన్నారు.వైద్యాధికారులు రోగులు, రోగుల సహాయకులతో ఆసుపత్రి సేవల గురించి వివరించి, వారికి నమ్మకం కల్గించాలన్నారు. ఆసుపత్రిలో సమస్యలు, కావాల్సిన సౌకర్యాల గురించి నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు ఎక్కువగా వస్తారని, వైద్యులు అందుబాటులో ఉంటూ, వారికి మెరుగైన సేవలు అందించి, వారిని ఆదుకోవాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్.కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.బి.కిరణ్ కుమార్,ఆర్ఎంఓ లు డా.బి. రాంబాబు,డా.రాథోడ్ వినాయక్,డా.అమర్ సింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్త దానం




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో రక్త దానం, కేక్ కటింగ్ బాపూజీ నగర్ లో చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితి గా పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి విచ్చేసి రక్త దాన శిబిరన్ని ప్రారంభించారు అనంతరం మాట్లాడుతు అన్ని ధనలకన్నా రక్త దానం మంచిదని ఈ కార్యక్రమం నిర్వహించిన వారిని అభినందిస్తున్ననన్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు 62వ,63వ డివిజన్ కార్పొరేటర్స్ జక్కుల రవీందర్, విజయశ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, సిలువేరు విజయభాస్కర్,సల్లూరి నాగేశ్వర్ రావు, భూషపాక శ్రీనివాస్, ఒగ్గుల భద్రయ్య,జెరిపోతుల వెంకటేశ్వర్లు, బర్ల రాజకుమార్, ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమారుస్వామి,కొమురవెల్లి రమేష్, తీరపతి శ్రీనివాస్, బొబ్బిలి నాగరాజు, పోగుల శ్రీనివాస్, మాతంగి స్వామి,సిలువేరు కిరణ్ ప్రసాద్, శోభనబోయిన బిక్షపతి, దార్ల రాజకుమార్, బండారి నర్సింగ్, బండారి రాజేందర్, బాధవత్ రామ్, బైరి రవీందర్,గోల్కొండ అన్వేష్, గోల్కొండ అరవింద్, సాధినేని సంతోష్, కట్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తరంగాలు నర్సింహులపేట
నర్సింహులపేట మండల కేంద్రం లోని శ్రీ వేంకటేశ్వర కల్యాణ మండపం (ఫంక్షన్ హాల్) లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ ఆధ్వర్యంలో సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మొత్తం 49 మంది లబ్దిదారులకు సుమారు నాలుగు లక్షల యాభై వేల రూపాయలు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని కార్యకర్తలు అందరూ ఎల్లప్పుడూ ప్రజల సమక్షంలో ఉండి ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకు వెళుతూ ప్రజల పక్షాన సేవలందించుటకు సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిర్ర సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్, నరసింహుల పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడుగుల రామకృష్ణ, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు చల్లా మధు, మహబూబ్ ఖాన్, గుండగాని వెంకన్న, అలువాల శ్రీనివాస్, దోమల యాదగిరి, కాస యాకయ్య సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెద్దవాగు నిర్వాసితులందరినీ ఆదుకుంటాం





**-రెవిన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**
**-ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ గృహాలు కట్టిస్తాం**
**-ఇసుక మేట వేసిన 400 ఎకరాల రైతులకు పరిహారమిస్తాం**
**-నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు నోటీసులిచ్చాం**
**- ప్రాజెక్ట్ మరమ్మతులకు తక్షణ సాయం రూ.8కోట్ల కేటాయింపు -రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**-పెద్దవాగు ప్రాజెక్ట్ గండి పరిశీలన**
**- 51 మంది ముంపు నిర్వాసితుల ఇళ్లకు వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం**

తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ నెల 18వ తేదీన వరద ఉప్పొంగి గుమ్మడపల్లి గ్రామం వద్ద పెద్దవాగు ప్రాజెక్టు గండి పడి కట్ట తెగిన ప్రాంతాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి ధ్వంసమైన ప్రాజెక్ట్ ప్రదేశంలో కలియతిరిగి చూసి ప్రాజెక్ట్ కు ఇంతటి గండి పడటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కోయరంగాపురం, గుమ్మడవల్లి, కొత్తూరు గ్రామాల్లో 51 మంది వరద ముంపు నిర్వాసితుల ఇళ్లకు మంత్రి పొంగులేటి స్వయంగా వెళ్లి పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన శివ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయా ప్రాంతాల్లో నిర్వాసితులను ఓదారుస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. కోయరంగాపురం గ్రామంలో విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. ఆ వివరాలు ఇలా..ఎకరానికి రూ.10వేలు..నష్టం జరిగిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అదుకుంటుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. 400 ఎకరాలు ఇసుక మేటతో పూడుకుపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎకరాకు రూ. 10 వేల చొప్పున తొలగింపు కోసం ఇస్తామని ప్రకటించారు. పత్తి, వరి పంటలు నష్టపోయిన రైతులకు విత్తనాలు ఉచితంగా ఇస్తామని తెలిపారు. వరదలో కొట్టుకుపోయిన ఒక్కో గొర్రె యజమానికి రూ.3వేలు, ఆవులు, గేదెలకు సంబంధించి యజమానికి రూ. 20,000వేలను ప్రభుత్వం ఇవ్వనుందని తెలిపారు. వరద వల్ల నీట మునిగి ఇళ్లను కోల్పోయిన వారందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తామనిమంత్రి అభయమిచ్చారు. అధికారులకు నోటీసులిచ్చాం..ప్రాజెక్టు మూడు గేట్లతో 40 వేల క్యూసెక్కుల వరద విడుదల అవుతుందని, 70 వేల క్యూసెక్కులు వచ్చినప్పుడు అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రాజెక్ట్ గండి పడిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. సరైన సమయానికి గేట్లు ఎత్తి ఉంటే ఇంతటి ముప్పు జరిగేది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులకు ఇప్పటికే షోకాజు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ రోజు ఉదయం ముఖ్యమంత్రితో మాట్లాడి తక్షణ మరమ్మతుల కోసం రూ.8 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు.భూ కబ్జాలపై సర్వే చేయాలని కలెక్టర్ కు ఆదేశంపెద్దవాగు ప్రాజెక్ట్ భూములను కొందరు కబ్జా చేశారని స్థానిక రైతులు ఆరోపించగా మంత్రి పొంగులేటి వెంటనే స్పందించారు. వర్షాలు తగ్గాక పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని కలెక్టర్ ను ఆదేశించారు.ఆంధ్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పొంగులేటి..41 మంది రైతు కూలీలను రక్షించేందుకు వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో మాట్లాడామని, హెలికాప్టర్ సహాయంతో వారిని కాపాడారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ సర్కారుకు తెలంగాణ ప్రభుత్వ0 తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్సీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**